క్లుప్తంగా

ఎంపీపీ చిచ్చిలికి మంత్రి పెద్దిరెడ్డి పరామర్శ



భాస్కర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

రొంపిచెర్ల: రొంపిచెర్ల ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. పురుషోత్తం రెడ్డి పెద్ద నాన్న భాస్కర్ రెడ్డి (98) వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మంత్రి చిచ్చిలివారిపల్లెలో ఎంపీపీ, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సూర్య నారాయణరెడ్డి, సదా శివరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

సర్టిఫికెట్ల ప్రదానం



సర్టిఫికెటులందుకున్న శిక్షణ పొందిన అభ్యర్థులు

పలమనేరు: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడునెలల పాటు శిక్షణ పొందిన అభ్యర్థులకు బుధవారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు మాట్లాడుతూ, ఇక్కడ అకౌంటింగ్ ఎగ్జిక్యూటివ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో శిక్షణ పొందిన వారిలో 90శాతం మందికి ఉపాధి లభించడం ఆనందంగా ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు సైతం గ్రామీణ విద్యార్థులకు ఎక్కువగా అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. విద్యార్థులకు అవసరమైన శిక్షణనిచ్చి వారికి ఉద్యోగాలను కల్పిస్తున్న ప్రభుత్వం సేవలను మరచిపోరాదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయశేఖరం, ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా అధికారి గుణశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్లు ప్రారంభం



కల్లూరు మహిళా జూనియర్ కళాశాలలో ప్రారంభమైన అడ్మిషన్‌లు

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు మహిళా జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి అడ్మిషన్లు ప్రారంభించినట్లు హెచ్ఎం తాతయ్య తెలిపారు. కార్పొరేట్‌కు దీటుగా బోధన ఉంటుందని తెలిపారు. కళాశాలలో ఈ ఏడాది బైపీసీ, ఎంపీసీ తరగతులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

అభయాంజనేయస్వామి ఆలయం ప్రారంభం



విశేష అలంకరణలో అభయాంజనేయస్వామి

పుంగనూరు: మండలంలోని కృష్ణంరెడ్డిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాన్ని బుధవారం ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించి, హోమాలు నిర్వహించారు. మహామంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కిసాని రాజారెడ్డి, అక్కిసాని రాంమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

27 నుంచి విత్తనకాయల పంపిణీ

పెద్దపంజాణి: రైతులకు వేరుశనగ విత్తనకాయలు ఈ నెల 27న శనివారం మండల కేంద్రంలో పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారి రబీబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న చలమంగళం, లింగాపురం, బట్టందొడ్డి, ముత్తుకూరు, పెద్దకాప్పల్లె, శంకర్రాయలపేట, పెద్దవెలగటూరు, 26న నిడిగుంట, పెద్దపంజాణి, కొళత్తూరు, వీరప్పల్లె, రాయలపేట, రాజుపల్లె, కమ్మపాళ్యం, నాగిరెడ్డిపల్లె, 27న అప్పినపల్లి, బొమ్మరాజుపల్లి, కోగిలేరు, తుర్లపల్లె సచివాలయాలలో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకుని బస్తాకు రూ.1674 చెల్లించి పర్మిట్ పొందాలని, అలాగే ఆధార్ కార్డు, 1బీ జెరాక్స్, మొబైల్ ఫోన్ తీసుకురావాలన్నారు.

గంగవరం మండలంలో..

గంగవరం: వేరుశనగ విత్తనాల కాయల పంపిణీకి మండలంలోని 18 రైతు భరోసా కేంద్రాల్లో నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లువ్యవసాయాధికారి హేమలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు తమ ఆధార్, భూమి పాసుపుస్తకం, ఫోన్(ఓటిపి) కోసం తప్పనిసరిగా వెంట తీసుకెళ్లి సంబంధిత రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఒక బస్తా ధర రూ. 1,674 చెల్లించి పర్మిట్ పొందాలన్నారు. గురువారం కీలపట్ల, కొత్తపల్లె, మేలుమాయి, కల్లుపల్లె, కలగటూరు, తాళ్లపల్లె, దండపల్లె, జీడిమాకులపల్లె, గండ్రాజుపల్లె–1, 2, రైతు భరోసా కేంద్రాల్లో, శుక్రవారం మామడుగు, పత్తికొండ, కీలపల్లె, పసుపత్తూరు, గుండుగల్లు, మారేడుపల్లె ఆర్‌బీకేల్లో నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు.

సమ్మోహనం..విశ్వరూప దర్శనం



అమ్మవారి విశ్వరూప దర్శనం



అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్సీ భరత్

- పోటెత్తిన భక్తజనం
- జనంతో కిక్కిరిసిన కుప్పం
- అమ్మవారి వేషధారణతో మొక్కులు చెల్లింపు

కుప్పం: శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతర సందర్భంగా చివరి రోజు అమ్మవారి విశ్వరూప దర్శనానికి జనం పోటెత్తారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి విశ్వరూప దర్శనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుప్పం చుట్టుపక్కల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు అనంతపురం, కడప, చిత్తూరు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. టెంపోలు, కార్లు, ఇతర వాహనాలలో తరలివచ్చి పట్టణ పొలిమేర్లలో అమ్మవారి దర్శనం కోసం నిరీక్షించారు. స్థానిక చెరువు కట్ట నుంచి హెచ్‌పి రోడ్డు, బైపాస్, రైల్వేగేటు వరకు ఉన్న రహదారుల్లో వాహనాలను అనుమతించకుండా పోలీసు శాఖ పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు వాహనాలను పొలిమేర్లలో నిలిపి, కాలినడకన ఆలయ ప్రాంగణంలోకి వచ్చేలా ఏర్పాట్లు చేశారు. దీంతో కుప్పం చుట్టు వాహనాలతో పాటు జన సందోహంతో పట్టణం కిక్కిరిసింది. ఆలయ ప్రాంగణంలోని క్యూ లలో భక్తులు గంటల తరబడి నిరీక్షించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ భరత్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

విచిత్ర వేషధారణలతో భక్తులు

శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబకు పలువురు వివిధ వేషధారణల్లో మొక్కులు చెల్లించారు. మహిళలు, గంగమ్మ రూపాలు, మహాభారత పాత్రధారుల వేషధారణలో.. డప్పులు వాయిస్తూ, నృత్యం చేస్తూ, తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించారు. అంతేకాకుండా మహిళలు పసుపు, కుంకుమతో కూడిన సారె (వడిబాల)ను చెల్లించారు.



అమ్మవారి వేషధారణలో భక్తుడు

మంత్రి పెద్దిరెడ్డికి ఘనస్వాగతం



మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలికిన వైఎస్సార్ సీపీ నేతలు

రామకుప్పం: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం పర్యటన సందర్భంగా బుధవారం రాజుపేట రోడ్డు సమీపంలో రామకుప్పం మండల వైఎస్సార్ సీపీ నేతలు పెద్దిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. మండల అభివృద్ధికి అదనంగా నిధులు కేటాయించాలని మంత్రిని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, నేతలు జనార్దన్ రెడ్డి, నారాయణస్వామి, మురుగ, యశ్వంత్ రెడ్డి, అజయ్ రెడ్డి, శ్రీవర్ధన్ పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి సంఘమిత్రల సమస్య

పలమనేరు: కుప్పానికి వెళుతున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని బుధవారం పట్టణ సమీపంలోని బైపాస్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, వెలుగు అధికారులతో కలిశారు. సమస్యలను నివేదించారు. సంఘమిత్రలకు సంబంధించి 30 గ్రూపులు ఉంటే ఓ సంఘమిత్ర ఉండాలని, తగ్గిన వారిని తొలగించాలనే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో సంఘమిత్రల తరపున పలమనేరు మండల కన్వీనర్ బాలాజీనాయుడు, నాయకులు చెంగారెడ్డి, రాజారెడ్డి, గోవిందు నాయుడు, ఏపీఎం హరి తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకం

సోమల: మండలంలోని పొదలగుంటపల్లెకు చెందిన విజయ సోమల ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు గత ఏడాది మృతి చెందారు. ఈ క్రమంలో కారుణ్య నియామకం కింద ఆమె కుమారుడు అజయ్‌కి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు సదుం ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. బుధవారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అజయ్‌కి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి

జగనన్న కాలనీలతో కొత్త ఊర్లు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, ప్రజాప్రతినిధులు

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: తెలుగుదేశం పార్టీ పాలనలో ఏడాదికి పదో పరకో పక్కా ఇళ్లు కట్టించారని, అవి కూడా టీడీపీ వారికే మంజూరు చేస్తే- ప్రస్తుతం జగనన్న పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తూ జగనన్న కాలనీల పేరిట ఊర్లకు ఊర్లనే సృష్టిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. బుధవారం స్థానిక ఎద్దులసంత వీధి సచివాలయ పరిధిలో 26, 25 వార్డుల్లోని 13 వీధుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, వార్డు కౌన్సిలర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. ఆయా కుటుంబాల్లో లబ్ధిదారులు పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో తెలియజేశారు. సమస్యలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని జగనన్న ఇళ్లను ఉదహరించారు. ప్రజలు చంద్రబాబునాయుడు తీరును గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లోనూ ఆయనకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చెర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, వైస్ చెర్మన్లు చాన్మాకమాల్, కిరణ్, కౌన్సిలర్లు సల్మా, పూర్ణిమ, కోదండరామయ్య, హయత్, రమేష్‌రెడ్డి, మూర్తి, నరేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా కేశవరెడ్డి

పుంగనూరు: మండల విద్యాశాఖాధికారిగా చౌడేపల్లె ఎంఈఓ కేశవరెడ్డిని నియమిస్తూ డీఈఓ విజయేంద్రరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి సెలవుపై వెళ్లడంతో చౌడేపల్లె ఎంఈఓను పుంగనూరుకు ఇన్‌చార్జ్‌గా నియమించారు.

సీఎం సహాయనిధి పంపిణీ



రామప్పకు చెక్కు ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్

గుడుపల్లె: వెన్నెముక ఆపరేషన్ చేసుకున్న భవన నిర్మాణ కార్మికుడు రామప్పకు ముఖ్యమంత్రి సహాయనిధి లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్సీ భరత్ అందజేశారు. మండలంలోని పెద్దపర్తికుంటకు చెందిన రామప్ప సెంట్రింగ్ పనులు చేస్తూ కిందకు పడి, తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. రామప్పకు వైద్య సాయం సీఎం సహాయనిధి నుంచి అందింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సర్పంచ్ అమరనాథ్ పాల్గొన్నారు.

చిక్కపల్లె తాండాలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

రామకుప్పం: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని చిక్కపల్లె తాండా పరిధిలో మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో స్థానిక సర్పంచ్ నారాయణస్వామి నాయక్ సమస్యను రెస్కో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రెస్కో అధికారులు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

వైభవంగా గంగజాతర



అమ్మవారిని దర్శించుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నక్కపల్లెలో గంగమ్మకు మొక్కుతున్న భక్తులు

పెద్దపంజాణి: మండలంలోని బసవరాజు కండ్రిగలో బుధవారం బాట గంగజాతరను వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి శిరస్సును గ్రామ వీధుల్లో మేళతాళాలు, బాణసంచా మోత నడుమ ఊరేగించి మండపంలో కొలువుదీర్చారు. అమ్మవారి ని ఎంపీపీ రెడ్డెప్ప, మండల కన్వీనర్ బాగా రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

నక్కపల్లెలో..

పలమనేరు: మండలంలోని నక్కపల్లెలో బుధవా రం గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి అమ్మవారి శిరస్సు మెరవణిని సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా వేడుకల మధ్య నిర్వహించారు. ఇంటింటా అమ్మవారికి టెంకాయ లు కొట్టారు. బుధవారం ఉదయం ఆలయం వద్ద అంబలిపోసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, దీపా రాధన చేశారు. అలాగే అన్నదానం చేశారు. గురువారం జలధి కార్యక్రమంతో జాతర ముగియనుంది.

వివాహిత అదృశ్యం

చౌడేపల్లె: ఓ వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ బుధవారం తెలిపారు. బోయకొండ ఆర్‌ఆర్‌కాలనీకి చెందిన సతీష్ భార్య సరిత(42) ఈనెల 22 నుంచి అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఆమె వివరాలు తెలిసిన వారు చౌడేపల్లె పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు.



జి: సరిత (ఫైల్)

అదునుకు ముందుగానే విత్తనాలు


- సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: ఖరీఫ్ సీజన్‌లో అదునుకు ముందుగానే వేరుశనగ విత్తనాలను ప్రభుత్వం రైతులకు సరఫరా చేస్తోందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయం వద్ద రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. గత టీడీపీ పాలనలో జూన్ నెల వచ్చినా విత్తనాల పంపిణీ కాక రైతులు ఎదురుచూపులు చూసేవారన్నారు. కానీ రైతుల పక్షపాతిగా తమ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముందుగానే విత్తనాలను పంపిణీ చేస్తోందన్నారు. 30 కిలోల బస్తా విత్తనాల ధర రూ. 2790 అని, సబ్సిడీ రూ.1116 పోను రూ.1674లకే ప్రభుత్వం ఇస్తోందన్నారు. వరుణదేవుని దయతో వర్షాలు బాగా కురుస్తున్నాయని, రైతులు పంటల సాగుతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈనెల 26 నుంచి జూన్ 2 దాకా ఆయా ఆర్‌బీకేల్లో విత్తనాల పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారిణి సంధ్య తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, కన్వీనర్ బాలాజీ నాయుడు, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు రాజారెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, నాయకులు జగన్ మోహన్‌రెడ్డి, రఫి, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మండల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రోజా

- ప్రభుత్వ శాఖల పనితీరుపై సభ్యుల హర్షం
- పట్టుపరిశ్రమ శాఖలో పాత పనులపై ఆరా

పలమనేరు: గత సమావేశాలకు భిన్నంగా బుధవారం మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా సాగింది. సమస్యలపై అధికారులను నిలదీయడాలు లేవు! ప్రభుత్వ శాఖల పరంగా పనితీరుపై సభ్యులు హర్షం వ్యక్తం చేయడం విశేషం. పలమనేరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రోజా అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని 21 శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ఆయా శాఖల పరంగా చేసిన అభివృద్ధిని వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ, మండలంలోని అన్ని శాఖల అధికారులు మంచిగా పనిచేస్తున్నారు కాబట్టే సమస్యలు లేవని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. ఏఈ విద్యాసాగర్ మాట్లాడుతూ, పంచాయతీ రాజ్‌శాఖకు సంబంధించి 90 శాతం బిల్లులిచ్చామన్నారు. రైతాంగానికి సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో ఈనెల 26 నుంచి విత్తనాలను పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారిణి సంధ్య తెలిపారు. ఇప్పటికే వేసవి దుక్కులు చేసుకున్న రైతులకు జీలుగ, జనుము పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. అలాగే కౌలు రైతులకు గుర్తింపు కార్డులను మంజూరు చేస్తున్నామన్నారు. మండలంలోని కౌండిన్య నదిలో వరదనీటిని నిల్వ చేయడానికి మొత్తం 9 చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ వెల్లడించారు. ఐసీడీఎస్‌కు సంబంధించి బరువు తక్కువగా ఉన్న పిల్లలకు ప్రత్యేక వైద్యం అందుబాటులో ఉందని సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని చెప్పారు. పట్టు పరిశ్రమశాఖకు సంబంధించి గతంలో మల్బరీని నాటిన రైతులే కొత్తగా పంటసాగు చేసినట్టు అధికారులతో కుమ్మక్కై బిల్లులు పొందారని ఆస్పత్రి కమిటీ చైర్మన్ ఆరోపించారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు అధికారులు హామీ ఇచ్చారు. మండలంలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ విద్యాసాగర్ సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, వైస్ ఎంపీపీలు జయశ్రీ, గజేంద్రబాబు, పీఏసీఎస్ చైర్మన్ రాజారెడ్డి, ఏరియా ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, కో–ఆప్షన్ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సన్మానం



కొత్తపల్లెలో సన్మానం అందుకున్న గ్రామ వలంటీర్లతో నాయకులు

గంగవరం: మండలంలోని కొత్తపల్లె, కీలపట్ల గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామ వలంటీర్లను బుధవారం మండల ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు సన్మానించారు. వలంటీర్లను శాలువాలతో సత్కరించి సేవా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి, చిట్టి, చంద్రబాబు, శివన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దళిత నేతలు

పుంగనూరు: ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి 99 శాతం అమలు చేసి రికార్డు సృష్టించారని దళిత నేతలు రాజు, శంకరప్ప, కృష్ణప్ప కొనియాడారు. బుధవారం జగనన్న పాలనకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నాయకులు చెన్నరాయుడు, నరసింహులు, కుమార్, రామ్మూర్తి, బాలాజీ, గంగాధరం, విజయ్ పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' ఓ వరం



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్

వి.కోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ గ్రామీణ ప్రాంత ప్రజల ఇళ్ల ముంగిటకే వైద్యసేవలు అందించడానికి ఓ వరమని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం జెడ్పీ చైర్మన్ స్వగ్రామమైన పి.కొత్తూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోగులకు వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలించి ఆయన మాట్లాడారు.ప్రతి నెలా 4వ బుధవారం ఇక్కడ ఫ్యామిలీ డాక్టర్ నిర్వహిస్తారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోగులను పరీక్షించిన తర్వాత అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నందిని, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.